# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 461 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,బుధవారం.10.09.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## నిర్మలమ్మతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టంపై ఆమెకు నివేదికను అందజేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం నిధులు కేటాయించాలని కోరారు. అలాగే రాష్ట్రానికి పలు ప్రాజెక్టుల విషయంలో రావాల్సిణ నిధులు గురించి చర్చలు జరిపారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్ లురవి, బలరాం నాయక్, సురేష్ షెట్కర్ ఉన్నారు.


## హిమాచల్ ప్రదేశ్ లో కొండ చర్యలు విరిగిపడిన ప్రాంతాలను ప్రదర్శించిన ప్రధాని



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం హిమాచల్ ప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాలలో వరదలు, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను సందర్శించనున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలలో ప్రధాని తొలుత ఏరియల్ సర్వే నిర్వహించనున్నారు.

## రోడ్డు విస్తరణలో సీఎం రేవంత్ ఇంటి ప్రహరీ కూల్చివేత



**నాగర్ కర్నూల్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ఆయన ఇంటి ప్రహరీని అధికారులు రెండురోజుల క్రితం కూల్చివేశారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలతో తెలంగాణ ముఖ్యమంత్రి



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

ఉపరాష్ట్రపతి ఎన్నిక నేపథ్యంలో ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

## అధికారుల మౌనం

### రోడ్లపై ప్రజల రవాణా ఘోరం
### ప్రజల ప్రాణాలపై అధికారుల నిర్లక్ష్యం
### అధికారుల మత్తులో ప్రజల ప్రాణాలు పణంగా
### చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు







ములుగు జిల్లా వెంకటాపురం మండలం – నివాస్ న్యూస్ రిపోర్ట్ వాజేడు – వెంకటాపురం మార్గంలోని కంకలవాగు బ్రిడ్జి ఇప్పుడు ప్రమాదానికి పిలుపు ఇస్తోంది. ఊసలు పైకి లేచి, బీటలు కొడుతున్నా ప్రతి రోజూ 70- 80 టన్నుల లోడుతో వందల లారీలు ఇసుక రవాణా చేస్తూ నిరభ్యంతరంగా దూసుకుపోతున్నాయి. రోజుకు దాదాపు 400-500 లారీలు ఈ బ్రిడ్జిపై గర్జిస్తుండగా, ఎప్పుడైనా కూలిపోతుందేమోనని ప్రజలు తీవ్ర భయందోనలకు గురవుతున్నారు

గతం పాఠం కాలేదు

వెంకటాపురం – చర్ల మార్గంలో గతంలో ఒక బ్రిడ్జి కూలిపోవడం, ఇంకా అది పూర్తిగా సరిచేయకపోవడం ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. ఆ అనుభవం మిగిలి ఉండగానే మరో బ్రిడ్జి కూడా అదే దశకు చేరుకోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.

అధికారుల నిర్లక్ష్యం – ప్రజల ఆందోళనకు సాంకేతం

ఆర్ అండ్ బి అధికారులు ఎక్కడా కనిపించకపోవడం, స్పందించకపోవడం స్థానికులను తీవ్రంగా కలవరపెడుతోంది.

"ప్రజల శ్రేయస్సు మరిచిపోయి అధికార మత్తులో విహరిస్తున్న అధికారులు కనీసం మేల్కోవాలి. రవాణా సౌకర్యం అంటే కేవలం రహదారి కాదు, ప్రాణభద్రత కూడా కావాలి. ప్రాణాలు పోయాకే చర్యలు తీసుకోవడం ఏ న్యాయం?" అని ప్రజలు మండిపడుతున్నారు.

మేధావుల హెచ్చరిక

విద్యార్థులు, మేధావులు, జర్నలిస్టులు కూడా ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం సరికాదని హెచ్చరిస్తున్నారు. "ప్రజా రవాణా అంటే ప్రభుత్వ బాధ్యత. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు బలైపోతే, దానికి ఎవరు బాధ్యత వహిస్తారు?" అన్న ప్రశ్న ఇప్పుడు జిల్లావ్యాప్తంగా వినిపిస్తోంది.

ప్రజల డిమాండ్

జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ సమస్యపై సమీక్ష జరపాలి.

ప్రమాదం జరగకముందే బ్రిడ్జిని పర్యవేక్షించి మరమ్మత్తులు చేపట్టాలి.

రవాణా సౌకర్యాల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి.

## ఎస్టీ హోదా పరిరక్షణకై లంబాడీల భారీ ధర్నా!

### లంబాడీల ఎస్టీ హోదా ను కాపాడవలసిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.
### రాష్ట్ర వ్యాప్తంగా లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలకు పిలుపు ఇచ్చిన ఎల్ - జేఏసీ





**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 9 న్యూస్**

లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్.జేఏసి) పిలుపుమేరకు ఈరోజు హనుమకొండ లోని ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న కోయ గోండు కు చెందిన రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో లంబాడీల భారీ నిరసన ధర్నా కార్యక్రమం జరిగింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న లంబాడి గిరిజన విద్యార్థులు యువకులు, ఉద్యోగులు మహిళలు ఇతర కార్యకర్తలు పెద్ద ఎత్తున హనుమకొండకు చేరుకొని ఈ ర్యాలీలో పాల్గొన్నారు. స్వార్థపర కోయ గోండుకు చెందిన కొద్దిమంది రాజకీయ నాయకుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అదేవిధంగా నాడు తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగబద్ధంగా ఎస్టిలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉందని లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానీదేననీ ధర్నాలో పాల్గొన్న నాయకులు స్పష్టం చేశారు. లంబాడీలను నిర్లక్ష్యం చేసిన, సుప్రీంకోర్టులో లంబాడీల పక్షాన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పోరాడకపోయిన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోనూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని వక్తలు హెచ్చరించారు. వెంటనే కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని అందుకు ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని లేనియెడల ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని వక్తులు పిలుపునిచ్చారు. లంబాడీల ఎస్టీ హోదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలు, సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని అందుకు వారం రోజుల్లో కార్యాచరణను రూపొందిస్తామని స్పష్టం చేశారు. లంబాడీల శాంతి ర్యాలీకి జిల్లా యంత్రాంగం పోలీసులు అనుమతి ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా నిరసించారు. ఈ ధర్నా ను ఉద్దేశించి లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ – జేఏసీ) కన్వీనర్ జైసింగ్ రాథోడ్, కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, సమన్వయకర్త వి.ఎన్ నాయక్, ఎల్ఆర్పి జాక్ నేత రాజు నాయక్, అముగోత్ వినోద్, ఎల్ జాక్, లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు వాంకుడోత్ వీరన్న నాయక్, పోరిక గోవింద నాయక్, వీరమ్మ గోపి సింగ్ నాయక్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, బానోత్ వసంత్ నాయక్, బానోత్ వెంకన్న నాయక్, డాక్టర్ ఉదయ్ సింగ్ నాయక్, బానోత్ మంగీలా నాయక్, సమ్మయ్య రాథోడ్, లకావత్ కరుణాకర్ నాయక్, పాడియా గాంగు నాయక్, బానోత్ బిక్షపతి నాయక్, లావుడియా రాజు నాయక్, మూడు రమేష్ నాయక్, అజ్మీర వెంకట్ నాయక్, నునావత్ జవహర్ లాల్, భీమా నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, భూక్య శ్రావణ్ నాయక్, ధరావత్ రామచంద్రనాయక్, రామెల్ నాయక్, నరేందర్ పవార్, ధరంసోత్ అనసూయం, బానోత్ నెహ్రూచంద్ నాయక్ ,సంతోష్ నాయక్, సిద్దు నాయక్, తిరుపతి నాయక్, సునీల్, గులాబ్ సింగ్, నరేందర్, రవినాథ్ , గోవర్ధన్ నాయక్, రవీందర్, బాలు నాయక్ తేజా నాయక్ , మరియు 5 వేల మంది లంబాడీలు పాల్గొన్నారు.









## అల్లు కనకరత్నమ్మ 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమ హాజరైన శాసన సభ కృష్ణంరాజు స్పీకర్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

హైదరాబాద్ లోని జె ఆర్ సి కన్వెన్షన్ సెంటర్లో జరిగిన దివంగత నటులు అల్లు రామలింగయ్య సతీమణి, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ మాతృమూర్తి శ్రీమతి కనకరత్నమ్మ 11 వ రోజు పెద్ద కర్మ కార్యక్రమానికి హాజరైన శాసనసభ డిప్యూటీ స్పీకర్ మరియు ఉండి ఎమ్మెల్యే శ్రీ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు.

# కాంగ్రెస్ పార్టీ చెప్పిన 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడ

## తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. జాబ్ క్యాలండర్ అమలు అంతేనా గ్రూప్ వన్ గ్రూప్ 2 డి ఎస్ సి నోటిఫికేషన్లు ఎప్పుడు వేస్తార హోంశాఖ విద్యా శాఖ కు అర్హులైన ఎమ్మెల్యేలు లేరా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలండర్ ప్రకారం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని దొంగ మాటలు చెప్పి నేడు గద్దెనెక్కిన తర్వాత గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను వారికి పరీక్షలు పెట్టి ఆర్డర్ కాపీలు ఇస్తున్నరూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఏ ఒక్క నోటిఫికేషన్ తన సొంతంగా ఏసిందో నిరుద్యోగులకు చెప్పాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వం ప్రజాపాలనా అంటూ నిరుపేద విద్యార్థులు మొత్తం కూడా కోచింగ్ సెంటర్లో నిమగ్నమై ఏళ్లకు ఏళ్ల తరబడి పెళ్లిళ్లు చేసుకోలేక ఉద్యోగాల నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను నేనిచ్చిన అని చెప్పి గొప్పలు చెప్పుకునే దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఉద్యోగాల విషయంలో ఎ మంత్రి చర్చకు వస్తారో ఎక్కడికి వస్తారు చెప్పండి వాటికి లెక్కలతో సహా ఆధారాలు తీసుకొని మేము వస్తాము నిరుద్యోగుల తరఫున తక్షణమే జాబ్ క్యాలెండర్ను అమలు చేయాలి లేని పక్షంలో రాబోవు లోకల్ బాడీ ఎలక్షన్లో ప్రతి విద్యార్థి ఒక్కో గ్రామపంచాయతీ ఇన్చార్జి తీసుకొని కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ఉస్మానియా యూనివర్సిటీ కాకతీయ యూనివర్సిటీ పాలమూరు యూనివర్సిటీ నుంచి అనేకమంది విద్యార్థులు తయారవుతున్నారు ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ 20 నెలల్లో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా వెయ్యలేదు ఒకవేళ నిజంగా వేస్తే ఆ నోటిఫికేషన్ వివరాలు ఏంటో తెలియపరచాలని వారు డిమాండ్ చేశారు

# కాట్రేవుపల్లి. ప్రాథమికొన్నత. పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలం లోని కాట్రేవుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు ఆ గ్రామంలోని స్వామి వివేకానంద ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు విద్యార్థులకు త్రాగునీటి కొరకు 70,000 రూపాయలు వెచ్చించి వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేసి మంగళవారం. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం చేయడం జరిగినది. కాట్రేవ్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ సొంత గ్రామానికి అందులో పాఠశాలకు సేవ చేయడం పూర్వజన్మ సుకృతమని, విద్యార్థుల అవసరాలు గుర్తెరిగి పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చిన వివేకానంద యూత్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివేకానంద ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు వెంకటేష్ ,కార్యదర్శి రాము సభ్యులు శ్రీనివాస్ గౌడ్, కురువ వెంకటేష్, శివలింగం, రాములు మరియు గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ మునిస్వామి, నారాయణరెడ్డి, గడ్డం నరసప్ప ,నాయకర్ లింగప్ప , గ్రామ పెద్దలు,గ్రామ యువత,పోషకులు, పాఠశాల చైర్మన్ పద్మమ్మ ఉపాధ్యాయులు శివకుమార్, రమేష్, పవర్ధన్ రెడ్డి మరియు శ్రీకాంత్, వంట ఏజెన్సీ రఘు, రమేష్ రాజేశ్వరి మరియు పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఏటూరునాగారం లో మైనారిటీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 1.5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన డా.మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారి చిత్రపటానికి కృతజ్ఞతలతో క్షీరాభిషేకం చేసిన మైనారిటీ యూత్ కాంగ్రెస్....




నివాస్ న్యూస్ ప్రతినిధి

మండల యూత్ ఉపాధ్యక్షులు సయ్యద్ ముస్తఫా గారి ఆధ్వర్యంలో కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఏటూరునాగారం మండల మైనారిటీల అభివృద్ధి కి కృషి చేస్తున్న మంత్రి సీతక్క గారికి కృతజ్ఞతలు, ధన్యవాదములు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ గారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా యూత్ కార్యదర్శి ఎండీ గౌస్ పాషా, మాజీ జడ్పీటీసీ ఎండీ సలీం -వలియాభి, సయ్యద్ అన్వర్, మహమ్మద్ అజ్మత్,మహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ ఖాజా హుస్సేన్,సయ్యద్ చాంద్ పాషా,సయ్యద్ బాబా,సయ్యద్ జహీర్, మహమ్మద్ మునీర్, సయ్యద్ రహ్మాన్,మహమ్మద్ గయాజ్, ఏటూరునాగారం జమా మసీద్ కమిటీ సభ్యులు, జిల్లా, మండల, గ్రామ సీనియర్ మైనారిటీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ఉట్కూరు గ్రామంలో ఉచిత కంటి. వైద్య శిబిరం ప్రారంభించిన ధనుంజయ గౌడ్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం కేంద్రంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఉట్కూర్ మండల ప్రజా పరిషత్ అధికారి ధనుంజయ గౌడ్.ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు ఏ. రవికుమార్

వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో ఉట్కూరు మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా150మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా80 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, ఉట్కూర్ మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో గౌరవ శ్రీ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్ ,కృష్ణ మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు ఉ ట్కూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, కొక్కు లింగం, సూర్య ప్రకాశ్ రెడ్డి, బాల్ రెడ్డి , శివరామరాజు , ఎల్కోటి జనార్దన్ రెడ్డి యజ్ఞ దత్ , రఘు గౌడ్ , జగదీష్ గౌడ్ , మహమ్మద్ అర్ఫత్ , నరేష్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యం గౌడ్, ఖాజా మైనుద్దీన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మక్తల్ లో.ఘనంగా కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలు.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.కాలాన్ని ఆయుధంగా మార్చుకొని, తన కవిత్వం రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం మంత్రి కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడ్తూ.సమ సమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకార్ణమని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజా కవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని మంత్రి గుర్తుచేశారు. "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది" అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడ మే కాకుండా, వివక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించా రని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుస రించాలని ప్రజలకు సేవ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణం

పిఠాపురం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షిం చాలని విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సూచించారు. పీఠం సప్తమ పీఠాధిపతి హుస్సేన్ షా 120వ జయంతిని పురష్క రించుకుని ఆశ్రమ ప్రాంగణంలో మంగళవారం సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మూడు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సి కర్రి పద్మశ్రీ మాట్లాడారు. అనంతరం 'మాతృ వందనం' పుస్తకాన్ని ఉమర్ అలీషా ఆవిష్కరించారు. అనంతరం ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందజేశారు. పక్షుల ఆహారం కొరకు తయారుచేసిన ధాన్యపు కుచ్చులను సభలో పంపిణీ చేశారు. హుస్సేన్ షా కవి స్మారక సాహితీ పురస్కారంతోపాటు, నగదు బహుమతిని ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత సంస్కృత విభాగా ధిపతి ఆచార్య గోరుగొంతు అక్కుభట్లుశర్మ, నాగులా పల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు చింతపల్లి అప్పారావులకు అందజేశారు.

# న్యాయం ఆలస్యమైనా గెలుస్తుంది

## హైకోర్టు గ్రూప్-1 సంచలన తీర్పు

## చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు



హైదరాబాద్ ప్రతినిధి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9

తెలంగాణ హైకోర్టు గ్రూప్-1 కేసులో వెలువరించిన ఈ తీర్పు అందరికీ ఇచ్చిన సందేశం. గతంలో ప్రకటించిన గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలను నిలిపివేసి, పత్రాల మూల్యాంకనాన్ని తిరిగి పరిశీలించాలని, అవసరమైతే పునఃపరీక్ష నిర్వహించాలన్న ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పు వేలాది నిరుద్యోగులలో కొత్త ఆశను నింపింది.

ప్రభుత్వ నిర్లక్ష్యం, అభ్యర్థుల ఆరోపణలు

పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం, పారదర్శకత లోపంపై అభ్యర్థులు వ్యక్తం చేసిన ఆరోపణలు కోర్టు ముందుకు వచ్చాయి. న్యాయమూర్తులు వాదనలు విని, ఈ వ్యవహారాన్ని అత్యంత గంభీరంగా తీసుకున్నారు. మూల్యాంకన విధానం, పరీక్షల నిర్వహణలో లోపాలు, అభ్యర్థుల అభ్యంతరాలు అన్నీ న్యాయస్థానం ముందు తలెత్తాయి. చివరికి కోర్టు పునఃపరిశీలన లేకపోతే పరీక్ష రద్దు వరకు సూచించే స్థాయికి చేరుకోవడం ఈ తీర్పు ప్రధాన విశేషం.

న్యాయ పోరాటానికి మహానుభావులు:

నిరుద్యోగుల తరఫున న్యాయపోరాటం నడిపిన న్యాయవాది రచన రెడ్డి ను నిరుద్యోగులు "న్యాయాన్ని గెలిపించినవాడు"గా ప్రశంసించారు. ఈ తీర్పు ఇచ్చిన న్యాయమూర్తులలో ముఖ్యపాత్ర పోషించిన జస్టిస్ నామవారపు రాజేశ్వర్ రావు పేరు ప్రత్యేకంగా గుర్తించబడింది. ఇది నిరుద్యోగులకే కాకుండా, పోరాటంలో భాగమైన అందరికీ గర్వకారణం.

విస్తృత ప్రభావం:

ఈ తీర్పు కేవలం గ్రూప్-1 పరీక్షలకే పరిమితం కాదు. పోలీసు నియామకాలలోనూ తప్పు ప్రశ్నల కారణంగా అవకాశాలు కోల్పోయిన అభ్యర్థులకు ఇది కొత్త వెలుగును నింపే అవకాశముంది. గతంలో పోలీస్ కానిస్టేబుల్ నియామకాలపై వచ్చిన కేసులు, నిపుణుల కమిటీ సూచనలు, సుప్రీంకోర్టు విచారణలుమొత్తం ఇప్పుడు ఈ తీర్పు దృష్ట్యా కొత్త ఆశ కలిగిస్తున్నాయి.

ప్రజా ధర్మ పార్టీ స్పందన

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చుంచు కుమార్ మాట్లాడుతూ

"గ్రూప్-1 కేసులో కోర్టు ఇచ్చిన తీర్పు, పోలీసు నియామకాలలో అన్యాయం ఎదుర్కొన్న వేలాది నిరుద్యోగుల జీవితాల్లోనూ వెలుగు నింపే అవకాశం ఉంది. ధర్మం పాక్షికం కాదు, అది శాశ్వతంగా నిలవాలి" అని పేర్కొన్నారు.

సమాజానికి సందేశం

వేమన చెప్పిన సూక్తుల్లా, సత్యం చివరికి గెలుస్తుంది అన్న మాట ఈ తీర్పుతో మళ్లీ రుజువైంది. అబద్ధం, పక్షపాతం ఎంతకాలం నిలిచినా చివరికి ధర్మమే నిలుస్తుంది.

తీర్పు ఇచ్చిన పాఠం

ఈ తీర్పు సమాజానికి ఒక స్పష్టమైన పాఠం చెబుతోంది

పారదర్శకత లేకుండా పరీక్షలు నిర్వహిస్తే, ప్రజాస్వామ్యంలో ఉద్యోగ అవకాశాల న్యాయం దెబ్బతింటుంది.

అభ్యర్థుల ఆరోపణలు నిజమైతే, పునఃపరిశీలన లేదా పునఃపరీక్ష తప్పనిసరి.


న్యాయం కోసం పోరాటం చివరికి ఫలిస్తుంది.

గ్రూప్-1 తీర్పు నిరుద్యోగుల పోరాటానికి న్యాయమూర్తుల గౌరవప్రద సమాధానం. ఇది ఒక్క సందేశం ఇస్తోంది: న్యాయం ఆలస్యమైనా వస్తుంది అదే ధర్మ విజయం.

# తెలుగు అక్షరానికి కాళోజి పోసిన జీవం

## తెలుగు జాతి మెచ్చిన ఆణిముత్యం

## బజ్జుర్ల శ్రీనివాస్ ప్రముఖ సీనియర్ పాత్రికేయులు రాజకీయ విశ్లేషకులు





దేశం కోసం గాని, రాష్ట్రం కోసం గాని, తెలుగు అక్షర అక్షరమాలపై సమరం చేసిన ఏకైక ముద్దుబిడ్డ కాళోజి నారాయణరావు అని ప్రజా బజ్జుర్ల శ్రీనివాస్ గణనీయంగా కొనియాడారు. ఒకే మాటతో యావత్ దేశాన్ని శాసించిన మహనీయుడిగా కాళోజి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

కాళోజి సాహిత్యం కేవలం కవిత్వం కాదు – అది ఒక ప్రజా విప్లవం. ఆయన రాసిన "ఓ దిశ, ఓ దిశ", "హోలీ పంటలు", "వరలక్ష్మి వ్రతం" వంటి పద్యాలు కేవలం సాహిత్య సృజనలే కాదు, ప్రజల దైనందిన జీవన ప్రతిబింబాలు. ఆయన పదాల్లో చెరువుల గాలి వాసన, రైతుల చెమట వాసన, విద్యార్థుల కలల జ్వాల, గిరిజనుల ఆత్మగౌరవం, బలహీన వర్గాల బాధ అన్ని కలసి కనిపిస్తాయి.

తెలుగు జానపదం నుండి తెలుగు చరిత్ర వరకు, సాయుధ పోరాటం నుండి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు – కాళోజి సాహిత్యం ప్రతి తరాన్ని జాగృతం చేసింది. ఆయన "నిజం చెప్పే సాహిత్యం" అనే సిద్ధాంతంతో అనేక బలహీన వర్గాల మనసుకు ఊతమిచ్చారు. అందుకే ఆయన కవిత్వాన్ని ప్రజలు "కావ్యం అనే పేరు పెట్టిన కత్తిగా కొనియాడారు.

"తన చరమ గీతాలతో, చర్మ వ్యాఖ్యలతో, చేగువ తెగువతో కాళోజి ఒకే ఒక్క ఆణిముత్యంగా నిలిచాడు. ఆయన సాహిత్యం తెలంగాణ భూమి రుద్రమదేవి, కాకతీయులు, సమ్మక్క – సారక్కలను ఎంతగానో స్మరింపజేస్తుంది. తెలుగు సాహిత్యానికి జీవరక్తం పోసిన మహనీయుడు కాళోజి" అని చుంచు కుమార్ వ్యాఖ్యానించారు.

అలాగే ఆయన రాసిన పుస్తకాలు, సాహిత్య రత్నాలను కేంద్ర ప్రభుత్వం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ భద్రపరిచి, విద్యార్థులకు అందుబాటులో ఉంచడం అత్యవసరమని సూచించారు. "తెలుగు గొప్పతనం తెలుసుకోవాలంటే కాళోజి సాహిత్యం తెలుసుకోవాలి. ఆయనను స్మరించుకుంటూ తెలుగు జాతి ముందుకు సాగితేనే, తెలుగు భాష ప్రపంచ స్థాయిలో జీవన సాక్షిగా నిలుస్తుంది" అని ఆయన అన్నారు.

శ్రీశ్రీ, వేమనల లాగానే, కాళోజి కూడా సాధారణ మనిషి జీవనాన్ని అక్షరాల్లో ఆవిష్కరించారు. ఆయన రాసిన ప్రతి పదం, ప్రతి వాక్యం ఒక జీవన మంత్రం. "తెలుగు అనేది ఒక పదమే కాదు – అది ఒక శాశ్వత గీతం, ఒక సజీవ జాతి ఆత్మ" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.

కాళోజి చేసిన సాహిత్య సంస్కరణలు, ఆయన ప్రజల కోసం రాసిన ఉద్యమ పదాలు, జన జీవనాన్ని కవిత్వంలోకి తెచ్చిన ప్రయోగాత్మక ప్రయత్నం

ఇవన్నీ సమాజాన్ని మేల్కొలిపే మంత్రాలుగా నిలిచాయి. ఆయన వచనం ఒక ఆవేశం, ఆయన పద్యం ఒక విప్లవం, ఆయన గీతం ఒక ఉద్యమం.

"కాళోజి అంటే కేవలం కవి కాదు – ఒక ఉద్యమం, ఒక ఆత్మగౌరవం, ఒక తెలుగు జాతి ప్రాణం" అని బజ్జుర్ల శ్రీనివాస్ చివరగా నొక్కి చెప్పారు.

# చంద్రబాబుపై బీఆర్ఎస్ నేత ప్రశంసలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్9ముఖ్యమంత్రి చంద్ర బాబు. ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిలో పరు గులు పెట్టిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి కొనియాడారు. ఏపీకిప్రధానిమోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. మంగళవారంఉదయం తిరుమల శ్రీవారినిఆయన దర్శించుకున్నారు. తెలంగా ణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదని మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఇంటికి జీహెచ్ఎంసీ నోటీసులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 09**

ప్రముఖ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ కు జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 లోని అల్లు అరవింద్ బిజినెస్ పార్క్' పేరుతో ఒక భవనం నిర్మించారు. నాలుగు అంతస్తుల వరకు జిహెచ్ఎంసి నుంచి అను మతులు తీసుకున్నారు అయితే కొద్ది రోజుల క్రితం అదనంగా పెంట్ హౌస్ నిర్మించడంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. జూబ్లీహిల్స్‌లోని ఆయనకు సంబంధించిన వాణిజ్య భవనంపై అనుమతులు లేకుండా పెంట్‌హౌస్ నిర్మించడమే ఇందుకు కారణం. ఈ అక్రమ నిర్మాణాన్ని ఎందుకు కూల్చివేయకూడదో వివరణ ఇవ్వాలని అధికారులు ఆ నోటీసులో స్పష్టం చేశారు. అల్లు అరవింద్ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో సుమారు వెయ్యి గజాల స్థలంలో 'అల్లు బిజినెస్ పార్క్' పేరుతో ఒక వాణిజ్య భవనాన్ని నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో నాలుగు అంతస్తుల నిర్మాణానికి ఆయన జీహెచ్ఎంసీ నుంచి అధికారికంగా అనుమతు లు పొందారు. ఈ భవనం నిర్మాణం సుమారు ఏడాది క్రితమే పూర్తయింది. అయితే, ఇటీవల ఈ భవనంపైన నిబంధనలకు విరుద్ధంగా అదనంగా ఒక పెంట్‌హౌస్‌ను నిర్మించారు. ఈ విషయం జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారుల దృష్టికి రావడంతో వారు రంగంలోకి దిగారు. ముందస్తు అనుమతులు లేకుండా నిర్మించిన ఈ పెంట్‌హౌస్‌ను అక్రమ నిర్మాణంగా పరిగణించి, సోమవారం అల్లు అరవింద్‌కు నోటీసులు జారీ చేశారు. తగిన వివరణ ఇవ్వని పక్షంలో చట్ట ప్రకారం కూల్చివేత చర్యలు చేపట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో దారుణం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఆదివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. పరీక్ష హాల్లోకి అనుమతించలేదన్న ఆగ్రహంతో ఎంటెక్ విద్యార్థి వినయ్ ఒక అధ్యాపకుడిపై దాడి చేశాడు. కత్తులతో విచక్షణా రహితంగా పొడిచిన విద్యార్థి అనంతరం హాస్టల్‌లోకి వెళ్లిపోయాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన అధ్యాపకుడు గోపాల్‌రాజును తక్షణమే ఆసుపత్రికి తరలించారు. సంఘటనతో ఐటీలో కలకలం రేగగా, విద్యార్థులు, అధ్యాపకులు భయాందోళనకు గురయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. దాడి వెనుక కారణాలపై దర్యాప్తు జరుపుతున్నట్లు అధికారులు తెలిపారు.

# బాబు 'వచ్చే రోడ్లు' తెచ్చే అనంత ప్రజలు ఆశ్చర్యం

## అనంతపురం జిల్లా, సూపర్ సిక్స్ ప్రోగ్రామ్




అనంతపురం జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9 ఎన్నడూ లేని విధంగా అద్దంలా మెరిసిపోతున్న అనంతపురం జిల్లా. ఎన్నో ఏళ్లు తరబడి అభివృద్ధికి నోచుకొని రోడ్లు ... సూపర్ సిక్స్ ప్రోగ్రామ్ వల్ల ముందుకు కదిలిన పరిస్థితీ. అనంతపురం పట్టణం గత వారం రోజులుగా అద్దంలా రూపుదిద్దుకుంటుంది. అనంతపురం జిల్లాలో శ్రీమంతుడు సినిమా సీన్ రిపీట్. కూటమి ఎమ్మెల్యేల సంబంధించి సుమారుగా వందల మంది ఎమ్మెల్యేలు, పదుల సంఖ్యలో మంత్రులు,ఎంపీలు అనంతపురం జిల్లాలో మూడు రోజుల నుండి తిష్ట. వేల సంఖ్యలో పోలీసుల బందోబస్త్ ఉండడంతో అనంతపురం జిల్లా పూర్తిగా పోలీసుల వలయంలో ఉన్నట్లు తెలుస్తోంది. గత వారం రోజులుగా అధికారులు మొత్తం అవే పన్నుల్లో నిమగ్నమై అనంతపురం జిల్లా ను సుందరీకరంగా తీర్చిదిద్దుతున్నారు. ఇదే తరహాలో అనంతపురం పట్టణం మరింత అందంగా, రోడ్లు అలానే డ్రైనేజ్ లు సైతం బాగు చేయాలని అనంత ప్రజానీకం సీఎం చంద్రబాబుకు పెద్ద ఎత్తున విజ్ఞప్తి చేసుకుంటున్నారు.

# తెలంగాణ చైతన్య స్ఫూర్తి కాళోజీ

**తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్.**



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం జక్లేర్.గ్రామం తన సాహిత్యంతో తెలంగాణ జాతిని చైతన్యపరిచిన గొప్ప కవి కాళోజీ నారాయణరావు అని తెలుగు ఉపన్యాసకులు,సామాజిక కార్యకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో మహాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ కాళోజీ జయంతి రోజైన సెప్టెంబర్ 9వ తేదీని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవడం హర్షనీయమన్నారు.తన సాహిత్యం ద్వారా ప్రశ్నించే తత్వాన్ని నేర్పించిన ప్రజా కవి, తెలంగాణ వైతాళికుడు కాళోజీ అని కొనియాడారు.తెలంగాణ సాహిత్యంలో కాళోజీ నారాయణరావు చేసిన సేవలు మరువలేనివని,ఆయన చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మహేష్ గౌడ్ కోరారు.

# మేడారం జాతర రెండో పంటకు నష్ట పరిహారం ఇవ్వాలి అని మంత్రి సీతక్కని కలిసిన రైతులు

## సానుకూలంగా స్పందించి రైతులకు నష్ట పరిహారం కోసం కలెక్టర్ ను ఆదేశించిన మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**



మంగళవారం రోజు తాడ్వాయి మండలం మేడారం ఐటీడీ ఏ గెస్ట్ హౌస్ లో రైతు సహకార సొసైటీ చైర్మన్ పులి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు అనంత రెడ్డి, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీనాబీ వృద్ధి శాఖ మంత్రి ధనుసరి సీతక్క కి మేడారం జాతర సమయంలో మేడారం, రెడ్డి గూడెం, ఊరట్టం, కన్నెపల్లి, కొత్తూరు, నార్లపూర్, వెంగ్లాపూర్ గ్రామాలలో రెండో పంట నష్టపరిహారం ఇవ్వాలి అని వినతి పత్రం ఇచ్చి మంత్రి సీతక్క కి సమస్య వివరించడం జరిగింది మేడారం జాతర సమయంలో భక్తుల వాహనాలు పార్కింగ్ కోసం వేయి మంది రైతు ల భూములు సుమారుగా 1500 వందల ఎకరాలు నష్ట పోతున్నట్ల తెలపగ సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే నష్ట పరిహారం కోసం రైతుల సర్వే చేసి నష్ట పరిహారం ఇవ్వాలి అని ప్రక్కన ఉన్న ములుగు కలెక్టర్ టీ ఎస్ దివాకర ను, ములుగు ఆర్ డి ఓ. తాడ్వాయి తహసీల్దార్ లను ఆదేశించారు అనంతరం రైతు సొసైటీ అధ్యక్షులు పులి సంపత్ గౌడ్, అనంత రెడ్డి లు మాట్లాడుతూ కొంతమంది బీజేపీ బిఆర్ స్ నాయకులు రైతు పేరుతో రాజకీయం చేస్తూ గతం లో రాష్ట్రము అధికారం లో ఉండి ఏం చేయకుండా ఈరోజు సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయ్ కాబట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలి అని చూస్తున్నారు అని అన్నారు గతం లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ జడ్పీ ఛైర్పర్సన్, మంత్రులు గా ఈ ప్రాంతం వాళ్ళు ఉండి ఏం చేసారో ప్రజలు గమనించాలి అని కేంద్రం లో 11 సంవత్సరం ల నుండి అధికారం లో ఉన్న బీజేపీ నాయకులు ఏం చేస్తున్నారో చెప్పాలి అని, ఈ సారి జాతర కు చరిత్ర లో ఉహించని స్థాయిలో మేడారం మాస్టర్ ప్లాన్ 236.2 కోట్ల రూపాయలు మంత్రి సీతక్క మంజూరు చేస్తే అది ఓర్వలేక జాతర ప్రాచుర్యం దెబ్బ తినేల వ్యవరస్తున్న నాయకుల విధానం ప్రజలు గమనిస్తూన్నారు అని తెలంగాణ వచ్చాక అధికారం లో ఉన్న బిఆర్ స్ ప్రభుత్వం మేడారం ప్రాంతం కు వాళ్ళు చేసింది శూన్యం అని దేవుళ్ళ పేరుతో రాజకీయం చేసే వాళ్ళు నాశనం అయినట్లు చరిత్ర లో ఉంది అని గుడి అభివృద్ధి వేరు, రైతులకు నష్టపరిహారం విషయం వేరు అని రైతు పేరు తో రాజకీయం చేసేవాళ్ళు మంత్రి కి లేదా కలెక్టర్ కు దరఖాస్తు ఇవ్వకుండా స్థానిక ఎన్నికల లో ప్రచారం ల రాజకీయం చేయడం సిగ్గు చేటు అని మంత్రి సీతక్క ని బద్నామ్ చేయాలి అని చూస్తే ఊరుకోం అని అన్నారు.గత ప్రభుత్వం లో బాబు రెడ్డి కి సంబందించిన భూమి ప్రభుత్వం బలవంతం గా గుంజుకొని ఎలాంటి నష్టపరిహారం ఇవ్వనప్పుడు ఏం చేసారో చెప్పాలి అని అన్నారు రైతులకు న్యాయం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు దసర పండుగ తర్వాత మంత్రి సీతక్క, కలెక్టర్ ఆధ్వర్యంలో జాతర కు నష్ట పోతున్న రైతులు అందరితో సమావేశం పెడుతున్నట్లు తెలిపారు సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ 20 సంవత్సరం నుండి ఉన్న మా ప్రాంతం రైతుల సమస్య ను అడిగిన వెంటనే పరిష్కారం చూపిన మంత్రి సీతక్క కి ఈ ప్రాంతం రైతలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ముజాపర్, పీరీల వెంకన్న, జంగా వెంకటేష్,చెర్ప వీరమోహన్ రావు, రాజయ్య, బాపురెడ్డి పోడెం బాబు తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 1 పరీక్షల మూల్యాంకనం పై హైకోర్టు సంచలన తీర్పు! జనరల్ ర్యాకింగ్ రద్దు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

గ్రూప్ 1 పరీక్షలపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది గతంలో ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేసిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం.మెయిన్స్ పరీక్ష పేపర్లను మళ్లీ మూల్యాంకనం చేయాలని టీజీపీఎస్సీకి ఆదేశించింది. గ్రూప్ వన్ పరీక్షల మూల్యాంకనం లో అవకతవకలు జరిగాయని పరీక్షలను రద్దు చేయి చేయాలని కోరుతూ.. కొందరు వేరువేరుగా పిటిషన్లను దాఖలు చేశారు వీటన్నిటిని ఒకటిగా విచారించిన హైకోర్టు జూలై 7న వాదనలు తీర్పును రిజర్వ్ చేసింది.. విచారించిన హైకోర్టు రీవాల్యుయేషన్ ఆధారంగా ఫలితాలు వెల్లడించాలని సూచించింది. పునఃమూ ల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీజీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యు యేషన్ జరిపించాలని టీజీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

# పార్లమెంట్ భవనానికి నిప్పు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

నేపాల్ రాజధాని కాఠ్మాండూలోని పార్లమెంట్ భవనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. దీంతో ఆ భవనం నుంచి పెద్దఎత్తున మంటలు, పొగలు బయటకు వస్తున్నాయి. సోషల్ మీడియాపై నిషేధాన్ని ఎత్తివేసినా అక్కడ హింసాత్మక ఘటనలు ఆగట్లేదు. ఇప్పటికే ప్రధాని సహా పలువురు మంత్రులు రాజీనామా చేశారు.

నేపాల్ ప్రధాని రాజీనామా

నేపాల్లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఉద్రిక్త పరిస్థితుల నడుమ ఆ దేశ ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. సైన్యం సూచనతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన నేపాల్ నుంచి దుబాయ్ వెళ్లే అవకాశం ఉంది. దీంతో సాయంత్రం కొత్త ప్రధాని పేరును సైన్యం ప్రకటించే అవకాశం ఉంది. కాగా వందలాది మంది నిరసనకారులు ఓలీ ఇంటి వద్ద ఆందోళన చేస్తున్నారు. ఆయన ఇంటికి నిప్పంటించారు.

# అన్నదానంతో ముగిసిన గణపతి నవరాత్రి ఉత్సవాలు



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ: పాల్వంచ వర్తకసంఘం ఆధ్వర్యం లో జరిగిన గణపతి నవరాత్రులు బ్రహ్మాండంగా అద్భుతమైన రీతిలో భక్తితో జరిగాయి.ఆ సందర్భంగా ఈరోజు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ అన్న ప్రసాద కార్యక్రమంలో సుమారుగా 5000 మంది పైగా భక్తులు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్,ప్రధాన కార్యదర్శి గూడేపు శ్రీనివాస్(ఆరంజ్ మెడికల్) ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవములు బాగా జరిగినాయి అని దైవ కార్యక్రమములో పాల్గొనుట ఆ దేవుని ఆశీస్సులు ఉంటేనే జరుగుతుంది అని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ కూడా భక్తి మార్గంలో నడిచి సమాజానికి ఉపయోగపడే పనులలో పాల్గొన్నట్లయితే దేవుని ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఖచ్చితంగా కలుగుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్,ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, బచ్చు శ్రీనివాస్, డోగిపర్తి సతీష్, కంటాల రిత్విక్, టి.శ్రీనివాస్, చలవాది రాజ్యలక్ష్మి,సంక రవి, కొప్పరపు రాము, వందనపు శ్రీనివాస్ రాయపూడి ప్రదీప్, వంకదార ఇందిరా, మౌనిక,దీప్తి,సునీత, వనిత వాసవి క్లబ్ అధ్యక్షురాలు సంకా రమ వాసవి క్లబ్ అధ్యక్షులు సంక సర్వేశ్, దార మాధవి, జూలూరి మణి,గుబ్బ దుర్గ,సుష్మ,రాధిక గర్రె శివ మొదలగు వారు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

నారాయణఖేడ్ మున్సిపాలిటీలో దాదాపు 40 వేలమంది జనాభా నివసిస్తున్న తరుణంలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు ఇవ్వకుండా ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుందని మున్సిపాలిటీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో భూపాల్ రెడ్డి. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బోరంచ మరియు పెద్దారెడ్డిపేట్ పంపు హౌస్ లో నుండి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి రోజుకు దాదాపు 15 లక్షల లీటర్ల త్రాగునీటిని అందించే వారిని. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పెద్దారెడ్డిపేట్ నుండి అడిషనల్ గా పైప్లైన్లు వేపించి మున్సిపాలిటీకి త్రాగునీరు అందించారు. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దారెడ్డిపేట్ పంప్ హౌస్ నుండి త్రాగునీరు రావడం నిలిపివేశారు. వారానికి ఒక్కరోజు కూడా త్రాగునీరు రావడంలేదని దీనికి కారణం ఈ అసమర్థత ప్రభుత్వం ఈ నాయకుడు అని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా ఉచితంగా కొత్త నల్ల కలెక్షన్లు ఏర్పాటు చేసి వారికి రోజు త్రాగునీరు అందించే వారిని కానీ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్త నల్ల కలెక్షన్ ఇవ్వడానికి సుమారు 5000ల రూపాయల టాక్స్ వసూలు చేస్తున్నారని మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు.



ఇప్పటికైనా ఈ పాలకులు నిద్రలేచి నారాయణఖేడ్ మున్సిపాలిటీకి త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీరు తక్షణమే స్పందించి మున్సిపాలిటీ ప్రజలకు త్రాగునీరు అందించకపోతే మున్సిపల్ ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి నాయకత్వంలో భారీ పోరాటానికి దిగుతుందని నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులునగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్, సతీష్ దేశ్ముఖ్ పిలుపునిచ్చారు.

# విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

పల్నాడు జిల్లా : ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం 15-19 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న 'యుటియఫ్ రణభేరి'ని జయప్రదం చేయాలని పల్నాడు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరెడ్డి, ఎం.మోహనరావు పిలుపుని చ్చారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను నరసరావుపే టలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు పరిష్కారం చూపడం లేదని, బదిలీలు, ప్రమోషన్లు పూర్తయ్యి మూణ్ణెల్లు కావొస్తున్నా ఉపాధ్యా యులను పాత స్థానాల్లోనే కొనసాగిస్తున్నారని, 3 నెలలుగా మినిమం టైం స్కేలు జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారినా ప్రపంచబ్యాంక్ సాల్ట్ పథకం రాష్ట్రంలో అమలు చేయడం ద్వారా 3వ వంతు ప్రైమరీ స్కూళ్లు ఇప్పటికే సింగిల్ టీచర్ స్కూళ్లుగా మారిపోయాయని, సగంపైన హైస్కూళ్లు సింగిల్ సబ్జెక్టు టీచరు స్కూళ్లుగా తయార య్యాయని తెలిపారు. హైస్కూళ్లలో పని చేయాల్సిన స్కూలు అసిస్టెంట్లను మిగులు పేరుతో క్లస్టరు టీచర్లుగా, ప్రైమరీ స్కూలు హెడ్మాస్టర్లుగా పనిచేయాల్సిన పరిస్థితులు కల్పించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రైవేటుకు తరలిపోయేలా కార్యక్రమాలు రూపొందిస్తున్నారని, బోధనకు ఆటంకం కలిగించేలా విద్యాసంవత్సరం ప్రారంభంలో యోగాంధ్ర, మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ట్రైనింగ్ పేరుతో ఉపాధ్యాయులను బడికి దూరం చేశారని, బోధనేతర కార్యక్రమాల చుట్టూ ఉపాధ్యాయులను ఊపిరాడకుండా చేస్తున్నారని విమర్శించారు.

# 10 లక్షలు లంచం డిమాండ్ చేసి రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ అధికారి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

ఏసీబీకి పట్టుబడటంతో కంటతడి పెట్టిన టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక నార్సింగి మునిసిపల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు మంచిరేవులలోని వినోద్ అనే వ్యక్తికి చెందిన ప్లాట్ ఎల్ ఆర్ ఎస్. క్లియర్ చేయడానికి 10 లక్షలు డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక ఈ రోజు 4 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ మణిహారిక.

# ఆది కర్మయోగి అభియాన్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభం




**నివాస్ న్యూస్ పాల్వంచ**

ఆది కర్మయోగి అభియాన్ సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి మాట్లాడుతూ, "గిరిజనుల సాంప్రదాయాలు, సాంస్కృతిక విలువలు, ప్రత్యేక అవసరాలను గుర్తించి విజన్ బిల్డింగ్ రూపొందించాలి. గిరిజన నాయకులు, కమ్యూనిటీ ప్రతినిధుల భాగస్వామ్యంతో గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి" అని సూచించారు. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు, చంద్రాలగూడెం, కారేగట్టు, పాయకారి యానంబైలు, సూరారం, తోగ్గూడెం, రంగాపురం గ్రామ పంచాయతీలు కేంద్ర ప్రభుత్వం ఆదికర్మయోగి అభియాన్ కింద ఎంపికయ్యాయి. ఈ గ్రామాల్లో స్కూలు టీచర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, ఏఎన్ఎంలు, గ్రామ సమాఖ్య సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, పీసా మొబలైజర్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఏపీఓ పోరండ్ల రంగా, ఏపిఎం మీరాభి, శిక్షణ కార్యక్రమం టీం లీడర్ హెచ్ ఎం ప్రకాష్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ మాధవి లత, హెచ్‌డబ్ల్యూ.ఓ పవన్ కుమార్, సి.సి. శ్రీను, హెల్త్ సూపర్వైజర్లు, వివిధ పాఠశాలల హెచ్ ఎంలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ప్రకటనను సుప్రీంకోర్టు ముందు ఉంచుతాం కేటీఆర్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

పదిమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారని వెల్లడి పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ కాంగ్రెస్‌లో చేరిన వారు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని దురవస్థలో ఉన్నారని వ్యాఖ్య గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన పదిమంది శాసనసభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్వయంగా చెప్పారని, వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షుడి ప్రకటనను తాము సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువెళతామని ఆయన స్పష్టం చేశారు. జడ్చర్లలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిపై చర్యలు తీసుకోవడానికి శాసనసభాపతి ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలు ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు.

# మోదీ ట్రంప్ దోస్తీ. భారత్‌పై అమెరికా మీడియా ప్రశంసల వర్షం!

**భారత్-అమెరికా మధ్య తగ్గుముఖం పట్టిన ఉద్రిక్తతలు**
**మోదీ-ట్రంప్ స్నేహబంధంపై అమెరికా నిపుణుల హర్షం**
**చైనాకు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారంటూ మోదీపై ప్రశంసలు**
**అమెరికా టారిఫ్‌లను తట్టుకుని దూసుకెళుతున్న భారత స్టాక్ మార్కెట్**
**దేశీయ డిమాండ్‌తో పటిష్టంగా భారత సోలార్ పరిశ్రమ**
**మోదీ గొప్ప ప్రధాని అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యల ప్రస్తావన**




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య తాజాగా చోటుచేసుకున్న సానుకూల పరిణామాలను అమెరికా మీడియా, నిపుణులు ప్రశంసిస్తున్నారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తగ్గడాన్ని ప్రముఖ నిపుణుడు గోర్డాన్ చాంగ్ స్వాగతించారు. ఈ పరిణామం భారత్, అమెరికా సంబంధాలలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం ఫాక్స్ న్యూస్‌తో మాట్లాడుతూ, గేట్‌స్టోన్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ ఫెలో గోర్డాన్ చాంగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "అధ్యక్షుడు ట్రంప్ తన వైఖరిని కొంత మార్చుకున్నారు. ఇది మంచి పరిణామం. ఎందుకంటే మనం భారత్‌ను చైనా వైపు పోనివ్వకూడదు. ప్రధానమంత్రి మోదీ షాంఘై సహకార సంస్థ (ఎస్సీవో) సమావేశానికి హాజరైనా, సైనిక కవాతుకు దూరంగా ఉన్నారు. పశ్చిమ దేశాలకు వ్యతిరేక కూటమిలో తాము భాగం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఆయన చైనాకు, ప్రపంచానికి పంపారు" అని చాంగ్ వివరించారు. రష్యా నుంచి ముడి చమురు కొంటున్న ఇతర దేశాలను వదిలేసి, భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకుని టారిఫ్‌లు విధించడం అన్యాయమన్న భారత వాదనలో నిజం ఉందని అంగీకరించారు. గత వారం వైట్‌హౌస్‌లో జరిగిన మీడియా సమావేశంలో ట్రంప్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీతో నేను ఎల్లప్పుడూ స్నేహంగానే ఉంటాను. ఆయన గొప్ప ప్రధాని" అని వ్యాఖ్యానించారు. దీనిపై మోదీ వెంటనే స్పందిస్తూ, ట్రంప్ స్నేహభావానికి తాను కూడా అంతే విలువ ఇస్తానని బదులిచ్చారు. మరోవైపు, అమెరికా టారిఫ్‌ల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్దగా లేదని ప్రముఖ అమెరికన్ పత్రికలు కథనాలు ప్రచురించాయి. గత ఆరు నెలల్లో ముంబై స్టాక్ మార్కెట్ సూచీలు 10 శాతం పెరిగాయని 'ది న్యూయార్క్ టైమ్స్' నివేదించింది. "భారత మధ్యతరగతిలో పెరుగుతున్న విశ్వాసం, దేశీయ ఆర్థిక రంగం బలపడటమే ఈ వృద్ధికి కారణం" అని ఆ పత్రిక విశ్లేషించింది. భారత మార్కెట్లలో విదేశీ సంస్థల వాటా 24 శాతం నుంచి 16 శాతానికి తగ్గి, దేశీయ పెట్టుబడిదారుల ప్రాబల్యం పెరిగిందని పేర్కొంది.

ఇదే తరహాలో, 'ది లాస్ ఏంజిల్స్ టైమ్స్' కూడా భారత సోలార్ పరిశ్రమపై ఒక కథనాన్ని ప్రచురించింది. అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని తట్టుకునేంత పటిష్టంగా భారత సోలార్ రంగం ఉందని తెలిపింది. "భారత్‌లో సౌర విద్యుత్‌కు విపరీతమైన దేశీయ డిమాండ్ ఉంది. ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల వల్ల, అమెరికాలో అమ్మకాలు తగ్గినా ఇక్కడి కంపెనీలకు నష్టం ఉండదు" అని ఆ నివేదిక స్పష్టం చేసింది. గత దశాబ్దంలో భారత్‌లో సౌర విద్యుత్ ఉత్పత్తి 30 రెట్లు పెరిగిందని, దీని ఖర్చు బొగ్గు ఆధారిత విద్యుత్ కంటే సగానికి తగ్గిందని ప్రశంసించింది.

# కొనసాగుతున్న ఉప రాష్ట్రపతి ఎన్నికల పోలింగ్




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

సీక్రెట్ బ్యాలెట్ విధానంలో పోలింగ్ తొలి ఓటు వేసిన ప్రధాని మోదీ ఎన్డీఏ నుంచి బరిలో రాధాకృష్ణన్ ఇండి కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ ఓటుహక్కు వినియోగించుకుంటున్న ఎంపీలు సా.5 గంటల వరకు కొనసాగనున్న పోలింగ్ సాయంత్రం 6 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు

# దిల్లీ వివేకా హత్య కేసు విచారణ మరోసారి వాయిదా.




**ఢిల్లీ/ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

విచారణ మరోసారి వాయిదా వేసిన సుప్రీంకోర్టు. హత్యకు సంబంధించి తదుపరి దర్యాప్తు అవసరమా? లేదా? అని గత విచారణలో సీబీఐని అడిగిన సుప్రీంకోర్టు. అఫిడవిట్ దాఖలు చేసేందుకు సుప్రీంకోర్టును సమయం కోరిన సీబీఐ. సీబీఐ తరఫున కోర్టుకు హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు. విచారణ ఈ నెల 16కి వాయిదా వేసిన జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ ధర్మాసనం. ఈ నెల 16న మధ్యాహ్నం 2 గంటలకు విచారణ చేపడతామన్న సుప్రీంకోర్టు ధర్మాసనం.

# వర్షాల వలన నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులపంపిణీ చేసిన మంత్రి సీతక్క





**ములుగు నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

ములుగు జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన 495 కుటుంబాలకు యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని ప్రాజెక్టు నగర్ లో పలు గ్రామాల లోని 149 కుటుంబాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ యునైటెడ్ వే ఆధ్వర్యంలో ప్రతి కుటుంబానికి బియ్యం, పప్పులు, నూనె, గోధుమ పిండి, సబ్బులు తదితర నిత్యావసర సరుకులను అంద చేయడం జరుగుతుందని తెలిపారు. బాధిత కుటుంబాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తక్షణ సహాయాన్ని అందించడం మూసుకొచ్చారని అన్నారు. ప్రతి సంవత్సరం భారీ వర్షాల వలన పలు గ్రామాల్లో ప్రజలు నష్టపోతుంటారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వంతో పాటు సేవా సంస్థలు ముందుకు రావడం

అభినందనీయమని, ఏ ఒక్క కుటుంబం ఆహారం లేక ఇబ్బందులు పడకుండా నిత్యవసర సరుకులను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు కూడా అవసరమైన సహాయం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ యునైటెడ్ వే, ఇన్ఫోసెస్ సంస్థల ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

**నివాస్ న్యూస్ టేకులపల్లి**



శ్రీ కాళోజి నారాయణ రావు 106వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం ఆశ్రమ ఉన్నత పాఠశాల, కోయగూడెంలో హెచ్ ఎం డి.నాగేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఒక ప్రసిద్ధ ప్రజాకవి మాత్రమే కాకుండా స్వాతంత్ర్య సమరయోధుడని అన్నారు. ఉద్యమకారుడిగా, రాజకీయ కార్యకర్తగా, గొప్ప కవిగా కాళన్నగా పేరు గడించారని కొని యాడారు. తెలంగాణ తొలి దశ ఉద్యమాలకు ప్రతిధ్వనిగా నిలిచిన మహనీయుడనీ.. కొనియాడారు. తెలుగు భాషా పండితులు బి. అమర్ సింగ్, రాంబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎల్‌హెచ్ఎం. నాగేశ్వర రావు, తారబాయ్, పగిడిద్దరాజు హాము, రమాదేవి, కిశోర్ సింగ్, మోతిలాల్, మంగమ్మ, జానకి, లక్ష్మీ నారాయణ, ఎస్.బాల, సైదులు, హరిదాసు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులు పాటలు, ప్రసంగాలు ప్రదర్శించగా, వారికి చాక్లెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమం ఆనందోత్సాహాలతో కొనసాగింది.

# రామ్మోహన్ నాయుడుకు వైసీపీ ఎంపీల ఓట్ల బాధ్యత !

**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**



దక్షిణాది నుంచి ఎన్డీఏ కూటమికి పడాల్సిన ఓట్ల బాధ్యతను బీజేపీ అగ్రనాయకత్వం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించింది. మొత్తం ముగ్గురు కేంద్ర మంత్రుల్ని ఓటింగ్ ఏజెంట్లుగా నియమించింది. వారిలో రామ్మోహన్ నాయుడు ఒకరు. దక్షిణాది వైపు నుంచి ఎన్డీఏ కూటమి ఓటర్లందర్నీ ఆయన సమన్వయం చేస్తారు. ఓ రకంగా తాము ఎన్డీఏ అభ్యర్థికే ఓటేశామని ఏజెంట్ కు నమ్మకం కలిగేలా చేయాల్సి ఉంటుంది. మిగిలిన వారందరి సంగతేమో కానీ.. వైసీపీ ఎంపీలు కూడా.. రామ్మోహన్ కిందకే వస్తారు.

వైసీపీకి చెందిన రాజ్యసభ, లోక్ సభ సభ్యులు ఎన్డీఏ కూటమి అభ్యర్థికే ఓటు వేయనున్నారు. అయితే డబుల్ గేమ్ ఆడకుండా బీజేపీ పెద్దలు కూడా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రామ్మోహన్ నాయుడు మద్దతుగా ఓటేస్తామని చెప్పిన వైసీపీ సభ్యులపైనా ఓ కన్నేయనున్నారు. ఎవరికి ఓటేశారో తర్వాత బీజేపీ నాయకత్వానికి నివేదిక కూడా ఇచ్చే అవకాశం ఉంది. ఓట్లు తేడా పడితే.. ప్రధానంగా వైసీపీ ఎంపీలపైనే అనుమానం వస్తుంది. చెల్లని ఓటు వేసినా సమస్యలే వస్తాయి. అందుకే వైసీపీ నేతలకు అదనపు పరీక్ష రామ్మోహన్ నాయుడు ముందు నిరూపించుకోవాల్సి రావడం.

ఓ వైపు ఓడించిన ఎన్డీఏకు మద్దతు ఎందుకు ఇస్తున్నారని.. కనీసం బీఆర్ఎస్ లాగా.. ఓటింగ్ కు దూరంగా అయిన ఉండవచ్చు కదా అని.. పార్టీ సానుభూతిపరులు గింజుకుంటున్నారు. ఉండవల్లి లాంటి వాళ్లు నెత్తినోరు బాదుకుని అలాంటి పనులు చేయవద్దని అంటున్నారు. కానీ ఎంతకు దిగజారి అయిపోయినా సరే.. తాము అలాంటివేమీ పెట్టుకోము కాబట్టి మద్దతుగా ఓటేసి తీరుతామని ఢిల్లీ చేరుకున్నారు. కాషాయ డ్రెస్ కోడ్ ను సుబ్బారెడ్డి మెయిన్ టెయిన్ చేస్తున్నారు. అయన అవస్థలు చూసి ఢిల్లీలో చాలా మంది రాజకీయాలు ఎలా చేయకూడదో వైసీపీని చూసి నేర్చుకోవాలని సెటైర్లు వేసుకుంటున్నారు.

# పాల్వంచ మండల వివిధ లంబాడి సంఘాలు నూతన జేఏసీ ఎన్నిక

**నివాస్ న్యూస్ పాల్వంచ**





పాల్వంచ మండల కేంద్రంలో బంజారా భవన్లో జరిగిన బంజారా నాయకుల సమావేశంలో టౌన్, రూరల్ లంబాడిలా నూతన జేఏసీ ఎన్నుకోవడం జరిగింది జేఏసీ చైర్మన్ గా గూగులోత్ దేవిలాల్ నాయక్ ను, వైస్ చైర్మన్ గా ధర్మసోత్ ఉపేందర్ నాయక్ ను, కన్వీనర్ గా గూగులోత్ కుశ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఐఎన్ టియుసి నాయకులు బాలు నాయక్, రాము నాయక్, తులసిరామ్ నాయక్ ను జె ఏ సి గౌరవ అధ్యక్షులు గా, కమిటీ సభ్యులుగా గిరి ప్రసాద్, పరమేష్ నాయక్, కుమార్ నాయక్, రాంబాబు నాయక్, శేఖర్ నాయక్ భద్రు నాయక్, భరత్ నాయక్, సురేష్ నాయక్ ఎన్నికయారు. ఈ ఎన్నిక అనంతరం కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ లంబాడీల హక్కుల కోసం రాజులేని పోరాటాలు చేస్తామని ఎన్నుకోవడం పట్ల జాతికి ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఈనెల 14 తారీఖున కొత్తగూడెం మార్కెట్ యర్డు నుండి పోస్ట్ ఆఫీస్ వరకు జరిగే లంబాడిలా ఆత్మ గౌరవ ర్యాలీలో ప్రతి బంజారా బిడ్డలు పాల్గొని బంజారాల ఐక్యతను చాటలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చందు నాయక్, నందిని, లింగ్యా నాయక్, ఎంపీటీసీ శంకర్, నగేష్, దీప్ సింగ్, పరమేష్ ధోనపల్లి తదితరులు పాల్గొన్నారు.


# లైంగిక వేధింపులు ప్రభుత్వ ఉద్యోగిని ఆత్మహత్యాయత్నం



**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

లైంగిక వేధింపులు తట్టుకోలేక జూనియర్ అసిస్టెంట్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో జరిగింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జూ. అసిస్టెంట్ గా పనిచేస్తున్న వాంకుడోత్ కల్పన.. తనని మాలోత్ చరణ్సింగ్ అనే వ్యక్తి లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపించింది. తనపై కలెక్టర్కు తప్పుడు ఆరోపణలతో ఫిర్యాదు చేశాడని తెలిపింది. దీనిపై తహసీల్దార్ ను సంప్రదించగా చరణ్సింగ్తో మాట్లాడుకోవాలన్నారని తెలిపింది. దీంతో మనస్తాపం చెంది కార్యాలయంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది.

# అమరావతి సీనియర్ ఐపీఎస్ సంజయ్‌కు రిమాండ్ పొడిగింపు




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

ఈ నెల 23 వరకు సంజయ్ రిమాండ్ పొడిగించిన ఏసీబీ కోర్టు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో నిందితుడిగా ఉన్న సంజయ్.

# ఇవాళ వైసీపీ తలపెట్టిన అన్నదాత పోరుబాటపై పల్నాడు ఎస్పీ ప్రెస్ మీట్.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

వైసీపీ అన్నదాత పోరుబాట"కు అనుమతి లేదు. వైసీపీ నేతలు ఎలాంటి అనుమతి తీసుకోలేదు. అనుమతి లేకుండా నిర్వహించి.ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు పల్నాడు ఎస్పీ

# ఉత్తమ ఉపాధ్యాయుడు అజ్మీర. రమేష్ కు గజ మాలతో ఘన సన్మానం





**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సన్మాన గ్రహీత అజ్మీర.రమేష్ కు లక్ష్మీదేవి పల్లి షటిల్ కింగ్స్ ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సన్మానించారు.అవార్డులు మరింత బాధ్యతను పెంచిందని సన్మాన గ్రహీత అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి ఉపాధ్యాయులు ఎంప్లాయిస్ అసోసియేషన్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మోతిలాల్, బాలు నాయక్,రామచందర్, గణేష్,లక్ష్మణ్,ఆర్కే.కిషన్ నాయక్ వెంకట్,కోటయ్య జోగయ్య, సామ్యూల్ (స్వామి), సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

# కాళోజీ కు ఘన నివాళులు



సంగారెడ్డి, సెప్టెంబర్ 09,నివాస్ న్యూస్..... సంగారెడ్డి మండలం, కల్పగూర్ గ్రామం, జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. స్వరాష్ట్ర ఉద్యమానికి తన రచనలతో స్ఫూర్తిని నింపిన తెలంగాణ సాంస్కృతిక సౌరభం, ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి తెలంగాణ భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాంస్కృతిక నృత్యాలు చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మాట్లాడుతూ కాళోజీ స్పూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని, తెలంగాణ భాషను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్, రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, విరాజ్ రెడ్డి, కమల్ జీత్ కౌర్, హామీద బేగం, ప్రవీణ్ కుమార్, తెజెందర్ సింగ్, రాహుల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా

## ఉపాధ్యాయులే భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే శిల్పులు : ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు







**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఉపాధ్యాయులే సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు అని కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు.మంగళ వారం లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "పాఠ్యాంశాలతో పాటు సమాజంలో జరుగుతున్న మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి. విలువలతో కూడిన విద్యను అందించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యము" అని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు తోడ్పాటుగా ఉంటానని హామీ ఇచ్చారు.కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే ఎక్కువ మంది విద్యార్థులు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కరీంనగర్ దీపిక ఆసుపత్రిలో టైపాయిడ్ జ్వరంతో ఉన్న పెషెంట్ పై అత్యాచారం చేసిన నిందితుడి అరెస్ట్



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

నగరంలో దీపిక ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన ఓ యువతిపై అత్యాచారం చేసిన నిందితుడిని అరెస్టు చేసినట్లు సీపీ గౌస్ ఆలం తెలిపారు. ఈనెల 6న అనారోగ్యంతో బాధపడుతున్న జగిత్యాల జిల్లాకు చెందిన సదరు యువతిని కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ఈ క్రమంలో హాస్పిటల్లోనే పనిచేస్తున్న దక్షిణామూర్తి (23) అనే యువకుడు ఆమెకు తెలియకుండా మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. నిందితుడిని మీడియా ముందు ప్రవేశపెట్టారు., సిపి మాట్లాడుతూ మహారాష్ట్ర సిరోంచ కు చెందిన దక్షిణామూర్తి ఆసుపత్రి %బు% లో టెక్నీషియన్ గా పని చేస్తున్నడనీ, అత్యాచారం చేసే ముందు సీసీ కెమెరాలో రికార్డ్ కాకుండా వాటిపై పరదా వేశాడని, మద్యం సేవించి వచ్చి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడని, అతని మొబైల్ ఫోన్ లో కూడా అశ్లీల చిత్రాలు కూడా లభ్యమయ్యాయనీ తెలిపారు.

# పట్టుబడని మాఫియాలు

## స్పందించని అధికారులు

## ఇబ్బందులు పాలు అవుతున్న సామాన్యులు

## ఇసుక మాఫియాల గులాం

## వెంకటాపురం - చర్ల రహదారి బందీతో భయం భయం





ములుగు జిల్లా ప్రతినిధి - నివాస్ న్యూస్, సెప్టెంబర్ 9

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వెంకటాపురం–చర్ల ప్రధాన రహదారి ఇప్పుడు ప్రజలకు మార్గం కాకుండా ఇసుక మాఫియాల గజదండంగా మారింది. ప్రభుత్వం అనుమతించిన పరిమితులు వదిలి, లాభాల కోసం దళారులు యథేచ్ఛగా లారీలను నిలిపివేస్తున్నారు. కిలోమీటర్ల మేర లారీలు వరుసగా కూర్చి ఉండటం వల్ల రహదారి శ్వాస ఆడలేని స్థితికి చేరింది. జీవనదారులుగా ఉన్న రహదారులు, ఇప్పుడు ప్రాణాల దోపిడీకి వేదికలుగా మారుతున్నాయి. అత్యవసర వాహనాలు - అంబులెన్స్‌లు, పాఠశాల బస్సులు, ప్రయాణీకుల వాహనాలు ఈ ఇసుక లారీ జామ్‌లో చిక్కుకొని జనజీవనాన్ని శ్వాస ఆడనివ్వడం లేదు. స్థానికుల బాధల్లో ఆవేదన, ఆగ్రహం కలగలిపి వినిపిస్తోంది– 'ఎన్ని సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఈ రహదారులు ప్రజలకోసమా? లేక ఇసుక లారీలకోసమా?" అని ప్రశ్నిస్తున్నారు.

ఇది కేవలం ట్రాఫిక్ సమస్య మాత్రమే కాదు.

రహదారుల పాడైపోవడం, పర్యావరణం కలుషితమవడం, గ్రామాల ప్రశాంతత చెదిరిపోవడం - ఇవన్నీ ఇసుక లారీ దాహానికి మూల్యం చెల్లిస్తున్నాయి.

కానీ ఆశ్చర్యకరం ఏమిటంటే,

"పట్టుబడని మాఫియాలు - స్పందించని అధికారులు - ఇబ్బందులు పాలు అవుతున్న సామాన్యులు" అనే దుస్థితి రోజురోజుకూ మరింత బలపడుతోంది.

ప్రభుత్వం ఇచ్చే నినాదాలు, కఠిన చట్టాలు కాగితాలకే పరిమితమైతే ప్రజలకు రక్షణ ఎక్కడ? ప్రజల ప్రాణాలు, పర్యావరణం, ప్రయాణాలు - ఇవన్నీ ఇసుక లాభాల కంటే తక్కువా? లేక లారీల దళారులే ఎక్కువా? అనే ప్రశ్న సమాజం ముందు మరింత ఘోరంగా నిలుస్తోంది. జీవనదారులు - ప్రాణాల దోపిడీ

# జీఎస్టీ బారం తగ్గేది ఎప్పుడో..?

## చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

**ఢిల్లీ ప్రతినిధి నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9:**

ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ అన్నారు "దేశవ్యాప్తంగా పేదలు, బలహీన వర్గాల జీవనంపై నేరుగా ప్రభావం చూపేది నిత్యావసర వస్తువులపై పన్ను భారమే. ఈ భారాన్ని తగ్గించకపోతే పేదలు ఊపిరి పీల్చే స్థితి ఉండదు" అని పేర్కొన్నారు.

ఆయన డిమాండ్ స్పష్టంగా ఉంది:

వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉన్న ప్రతి కుటుంబానికి, పాన్ ఆధారంగా ధృవీకరించి జీఎస్టీ పూర్తిగా మినహాయించాలి. ఇది అన్ని వర్గాల ప్రజలకు సమానంగా వర్తించాలని విజ్ఞప్తి చేశారు.

వాస్తవ పరిస్థితులు:

జీఎస్టీ విధానంలో కొంత సరళీకరణ ఉన్నప్పటికీ, నిత్యావసర వస్తువులన్నీ పూర్తిగా మినహాయింపులో లేవు. కొన్ని ఆహార పదార్థాలు, విద్య, ఆరోగ్య సేవలపై కొంత రాయితీ ఉన్నా, కూరగాయలు, నూనెలు, ప్యాక్డ్ వస్తువులపై మాత్రం పన్ను కొనసాగుతూనే ఉంది. దీని ఫలితంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రజల వేదనను చూపే పంక్తులు:

"కూలి చెమట చుక్కతో సంపాదించిన ముద్ద అన్నం కూడా జీఎస్టీ కత్తి కింద చీలిపోతుంది."

"ఒక చేత్తో ఉచిత బియ్యం ఇస్తూ, మరో చేత్తో నిత్యావసర వస్తువులపై కత్తి పెట్టే కేంద్రం దోపిడీ రాజకీయం చేస్తోంది."

"జీఎస్టీ అనే చీకటి రాక్షసి బీదల బతుకులను చిదిమేస్తోంది."

సమస్యలు - పరిష్కార మార్గాలు

1. నిత్యావసర వస్తువుల ధరలు . మార్కెట్‌లో తగ్గింపుల ప్రభావం ప్రజలకు కనబడడం లేదు.

2. రేషన్ లీకేజ్ పేదలకు ఉచితంగా అందాల్సిన ధాన్యం బహిరంగ మార్కెట్‌లోకి మళ్లుతోంది.



3. పన్ను విధానం అమలులో ఉన్న లోపాల వల్ల పేదలపై మరింత భారమవుతోంది.

చుంచు కుమార్ కేంద్ర ప్రభుత్వానికి సూచనలు

పాన్ ఆధారంగా రూ.5 లక్షలలోపు ఆదాయం కలిగిన కుటుంబాలకు జీఎస్టీ మినహాయింపు ఇవ్వాలి.

నిత్యావసర వస్తువులపై సున్నా పన్ను (జీరో జీఎస్టీ) విధించాలి.

రేషన్ సరఫరాలో ఆధార్ లింకింగ్, డిజిటల్ పర్యవేక్షణ ద్వారా లీకేజ్ నివారించాలి.

జీఎస్టీ మండలి (కౌన్సిల్) ప్రత్యేక సమీక్ష జరపాలి.

"ప్రజల కడుపులో అన్నం పెట్టడం రాజకీయ నేతల నిజమైన బాధ్యత" అని చుంచు కుమార్ గుర్తు చేశారు.

ఆయన డిమాండ్ చేసినట్లుగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. లేకపోతే "ప్రజాస్వామ్యం" అనే పదం పేదల మనసుల్లో దాని పూర్తి అర్థం కోల్పోతుంది.

వేమన మాటలు గుర్తు చేసుకోవాలి

"పేదల కన్నీరు తుడిచినవాడే నిజమైన పాలకుడు."

# ప్రతి రేషన్ షాపులో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఆవిష్కరణ కార్యక్రమం





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ నాగారంప్రతి రేషన్ షాపులో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటో ఆవిష్కరణ కార్యక్రమం నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా పేద మధ్యతరగతి 80 కోట్ల మందికి, 2019 నుండి 10 సంవత్సరాల వరకు ప్రతి మనిషికీ 5 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్న మోడీ కేంద్ర ప్రభుత్వం అని వినియోగదారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి ,నక్క కిషోర్ గౌడ్, రాకేష్ గౌడ్.జూపల్లి నరేష్. కృష్ణ చారి, రాజు, సతీష్, జిల్లా ఎండోమెంట్ సెల్ సంతోష్ , మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, చంద్రకళ పాల్గొనడం జరిగింది.

# తెలంగాణకు తరలుతున్న యూరియా సీజ్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నకరికల్లు : యూరియా అక్రమంగా తరలకుండా తనిఖీ చేసేందుకు రాష్ట్ర సరిహద్దులోని పొందుగుల చెక్‌పోస్టు వద్దకు వెళ్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావు నకరికల్లు– త్రిపురాపురం గ్రామాల మధ్య యూరియా లోడుతో ఆటో వెళ్లడం గమనించారు. తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలివ్వగా రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్ శాఖలవారు రంగంలోకి దిగారు. కుంకలగుంట గ్రామం నుండి తెలంగా ణలోనిత్రిపురారం మండలం మంగాపురం తండాకు 20 బస్తాల యూరియాను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం కుంకలగుంటలోని ఎరువుల దుకాణాల్లో తహశీల్దార్ పుల్లారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణదేవరాయలు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఎరువులను తరలిస్తున్న ఘటనలో రామావత్ లచ్చు, ఇస్లావత్ వెంకట్రావుపై కేసు నమోదుకు ఎస్ఐను పల్నాడు కలెక్టర్ ఆదేశించారు.

# ఎరువుల కొరతపై వైసిపి నిరసన

గుంటూరు జిల్లా ప్రతినిధి : ఖరీఫ్ సీజన్‌లో ఎరువుల కొరతపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 'అన్నదాత పోరు' పేరుతో ధర్నాలు చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరులో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాల యం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేశారు. అనంతరం కార్యాలయంలో పరిపాలన అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భ ంగా రాంబాబు మాట్లాడుతూ రైతుల పక్షాన పోరాడుతున్న తమను కూటమి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. యూరియా సహా రైతులకు అవసరమైన ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత పంటల బీమాను పునరుద్ధరించాలన్నారు. అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి మాట్లా డుతూ రైతులు సంక్షోభంలో ఉంటే కూటమి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని, రైతులు యూరియా కోసం క్యూలో నిలబడితే దానిని బఫే భోజనాలతో పోల్చటం దౌర్భాగ్య మని విమర్శించారు.

## టి జి ఎన్ పి డి సి ఎల్ కంపెనీ అధ్యక్షులు సెక్రెటరీ ఆధ్వర్యంలో



**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 9 న్యూస్**

టీ జీ ఎన్ పి డి సి ఎల్ యందు సి వి ఓ గ బాధ్యతలు తీసుకున్న బోనాల శోభన్, అడిషనల్ ఎస్పి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో కంపెనీ గౌరవ అధ్యక్షులు వాలు నాయక్ , కంపెనీ సెక్రటరీ శ్రీరామ్ నాయక్ , జవహర్ , రాజశేఖర్, శ్రీకాంత్, సురేష్ , దయాకర్ , శ్రీనివాస్ , వెంకన్న మరియు మహేష్ పాల్గొనడం జరిగింది.


## ఈ రోజు ఏకాశీల జూనియర్ కాలేజీ "హన్మకొండ నందు నిర్వహించిన "విద్యార్థులతో ముకాముఖి "కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన ఏకాశీల విద్యాసంస్థల చైర్మన్. డాక్టర్. గౌరు తిరుపతి రెడ్డి పాల్గొనడం జరిగింది..




**హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 9 న్యూస్**

విద్యార్థులను ఉద్దేశించి విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ... జీవితం లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే ఆలోచన తో పాటు ఆచరణ కూడా అవసరం అని, మీ తల్లిదండ్రులు మీపైనా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, ఎన్ని ఇబ్బందులు ఎదురయినా ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని... నా యొక్క జీవితమే ఇందుకు నిదర్శనం అని..ప్రతి ఒక్క విద్యార్థి జీవితం లో క్రమశిక్షణ తో ముందుకు వెళ్లాలని,నేటి ఈ పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విదంగా మన ఏకాశీల విద్యాసంస్థల లో విద్య ను అందించడం జరుగుతుంది అని.. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ఏకాశీల జూనియర్ కళాశాల డైరెక్టర్ ముచ్చ జీతేందర్ రెడ్డి, మరియు కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి,, రాజిరెడ్డి మరియు తల్లిదండ్రులు, అధ్యాపకులు పాల్గొనడం జరిగింది

## ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్ డి ఏ విజయం




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ సెప్టెంబర్ 9**

సిపి రాధాకృష్ణ పూర్తి పేరు చంద్రపురం పోన్ను స్వామి రాధా కృష్ణన్ ఈయన 1957లో తమిళనాడులో జన్మించారు 16 ఏళ్ల వయసు నుంచి ఆర్.ఎస్.ఎస్ జన్ సంఘ పనిచేశారు 1998 99 లో కోయంబత్తూర్ బీజేపీ నుంచి ఎంపీగా గెలిచారు. 2004, 14, 19, లో ఓడిపోయారు 2024. 07 వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. 2023లో ఝూర?ండ్ గవర్నర్ అయ్యారు. 2024 లో తెలంగాణ గవర్నర్ గాను అదనపు బాధ్యతలు చేపట్టారు 2024 జూలైలో మహారాష్ట్ర గవర్నర్గా పనిచేశారు.

2025లోఉపరాష్ట్రపతి పోటీ చేసి ఎన్నికల్లో గెలిచారు. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. ఎన్. డి ఏ. కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన ప్రత్యర్థి పై 152 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించినట్లు రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోడీ ఫలితాలను ప్రకటించారు. ఎన్ డి ఏ. కూటమి బిజెపి ఉపరాష్ట్రపతిగా సిపి రాధాకృష్ణ ఓట్ల 452 తో గెలుపు సాధించారు. ఇండికూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి 300 ఓట్ల 15 చెల్లలేదు. ఓటమి చెందినారు. ప్రత్యర్థి, ఇండియా కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డిపై ఆయన గెలుపొందారు. ఎన్నికల లెక్కింపు రాత్రి 6 గంటలకు ప్రారంభమైంది.

## మహాత్మా గాంధీ విగ్రహాన్ని పునరుద్ధరించండి



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ పట్టణం లోని అభ్యుదయ స్కూల్ నందు 2011లో వాసవి క్లబ్ వారిచే నిర్మింపబడిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం నేడు ఎటువంటి ఆలనా పాలన లేకుండా ఎండ కు ఎండుతూ వానకి తడుస్తూ శిథిలావస్తాలో పడి ఉన్నది దయచేసి ఈ విగ్రహ పునః ప్రతిష్టకు వాసవి క్లబ్ బాధ్యులు గాని మరే ఇతర స్వచ్ఛంద సంస్థలైన ముందుకు రావాలని ఆ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## పిఏఐతో పారదర్శక పాలన




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఏలూరు : గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యం కోసం పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ వర్క్‌షాపు (పిఎఐ) ఒక ముఖ్యమైన సాధనమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా స్థాయిలో మంగళవారం నిర్వహించిన వర్క్‌షాపులో ఆమె మాట్లాడారు. ఈ సూచిక ద్వారా పంచాయతీల పరిపాలన, వనరుల వినియోగం, సేవల అందజేత, సామాజిక–ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు అంచనా వేయనున్నట్లు తెలిపారు. పంచాయతీల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఏర్పడి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించిన జిల్లా అధికారులను, పంచాయతీ రాజ్ సిబ్బందిని అభినందించారు. 10న పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్ శిక్షణ భీమడోలు :భీమడోలు మండల పరిషత్ సమావేశ మందిరం వేదికగా ఈ నెల పదో తేదీ గురువారం పంచాయతీ అడ్వాన్స్ ఇండెక్స్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శర్మ తెలిపారు. ఒకరోజు పాటు కొనసాగే శిక్షణా తరగతులకు ఎంపిడిఒ కన్వీనర్‌గా వ్యవహరిస్తారన్నారు. సమావేశానికి ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ డిజిటల్ ఆపరేటర్లు హాజరవుతారని ఎంపిడిఒ తెలిపారు.

## డిఎస్‌సికి ముందే అంతర్ జిల్లాల బదిలీలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : అంతర్ జిల్లాల బదిలీలు, పెండింగ్‌లో ఉన్న స్కూల్ అసిస్టెంట్ల ఉద్యోగోన్నతులు డిఎస్‌సి నియామకాల కంటే ముందు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపిమూర్తి కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై పలువురు ఉన్నతాధికారులను మంగళవారం కలిసి వినతిపత్రాలను అందజేశారు. దసరా సెలవులు ఈ నెల 22వ తేదీ నుంచి ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. పండగ 22 నుంచి ప్రారంభం అవుతున్నా, విద్యాశాఖ కేలండర్ ప్రకారం 24 నుంచి సెలవులు ఇచ్చారన్నారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పిజిటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌లతో భర్తీ చేయాలని, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల పండిట్ పిఇటి పోస్టులు అప్‌గ్రేడేషన్ ఫైల్‌కు ఆమోదం తెలపాలని ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శిని కోరారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు అంతర్ జిల్లాల బదిలీలు నిర్వహించాలని ఆ శాఖ కార్యదర్శి, డైరెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. గిరిజన సంక్షేమశాఖలో పనిచేస్తున్న సిఆర్‌టిలకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఉపాధ్యాయులకు సంబంధించి కారుణ్య నియామకాలను తక్షణమే చేపట్టాలని పంచాయతీరాజ్‌శాఖ ఉప కార్యదర్శిని కలిసి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జిల్లాల విభజన అనంతరం కొన్ని మండలాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిఎఫ్ సొమ్ము వారి ఖాతాల్లో జమకాని విషయాన్ని తెలిపారు.

## సంగారెడ్డి అర్డిఓ కార్యాలయానికి పట్టిన 'గ్రహణం వీడింది'

ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ..

అవినీతి అనకొండలకు వెన్నుదన్ను!

అడ్డగోలు పనులకు చిరునామా!

అక్రమ అడ్డుగోడలకు కొండంత అండ!

బంగారు కత్తి తో భ్రమింపచేసి 'గొంతు కోసే పనులు'!

లుచ్చా పనులు చేసే పాత్రికేయులకు తాయిలాలు ఇవ్వడంలో దిట్ట!

ప్రభుత్వ యంత్రాంగానికి పట్టిన 'చీడపురుగు'!





సంగారెడ్డి , సెప్టెంబర్ 09,నివాస న్యూస్....సంగారెడ్డి ఆర్డీవో సి.హెచ్ రవీందర్ రెడ్డిని తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 'ఇంటి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు' అనే చందంగా కొనసాగిన వ్యవహారం 'హఠాత్తు గా ఈ ఆదేశాలు' అందరిని ఆశ్చర్యానికి గురిచేశాయి. ఆర్డీవోపై పలు అక్రమాల ఆరోపణలే ఈ బదిలీకి కారణమని, అవినీతి అనకొండలకు వెన్నుదన్ను గా ఉండి పరోక్ష సహాయ సహకారాలు అందించారని అధికార వర్గాలు గుసగుసలాడుతున్నాయి. కలెక్టర్‌ను తక్షణమే రిలీవ్ చేయాలని ఆదేశించడంతో పాటు, ఆయనకు ఎటువంటి పోస్టింగ్ ఇవ్వకుండా నేరుగా ప్రభుత్వానికి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులో స్పష్టం చేయడం జిల్లాలో రాజకీయ వర్గాల్లో సంచలనం రేపింది, అదే క్రమంలో బాధితుల హృదయలలో ఆశలు కూడా రేపింది. పటాన్‌చెరు పరిధిలోని 10 ఎకరాల నిషేధిత భూములను ఒక కార్పొరేటర్‌కు హక్కులు కల్పించటం, జిన్నారం మండలంలో 80 ఎకరాల స్పష్టత లేని భూములను బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు అనుకూలంగా దారాదత్తం చేయడం, ముత్తంగి, రుద్రారం, కంది గ్రామాల్లో విలువైన అసైన్డ్ భూములకు అక్రమంగా హక్కులు కల్పించడం, అడ్డగోలు పనులకు తానే ఒక చిరునామా అన్నట్టుగా వ్యవహరించడం లాంటి పలు అంశాలపై పలువురు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేరినట్లు సమాచారం. అలాగే ఐలాపూర్ భూముల వ్యవహారం, రామచంద్రాపురం మండల తహసీల్దార్ పరిధిలోని వెలిమెల గ్రామంలో రెండు జిల్లాల సరిహద్దు భూముల విషయంలో నేరుగా పైరవీకారుడిగా వ్యవహరించడం, ఇదులనాగులపల్లి గ్రామా పరిధి, శివారు లో అక్రమ అడ్డుగోడలకు కొండంత అండ గా అన్నీ తానై ప్రత్యక్ష పరోక్ష సహాయ సహకారాలు అందించి అక్రమార్కులకు అండగా నిలబడటం తో అతడి వ్యవహారశైలి సుస్పష్టమైందని పలువురు గ్రామస్తులు తెలిపారు. రూ. 2వేల కోట్ల విలువైన 60 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ ప్రముఖ రియల్టర్‌కు అనుకూలంగా దారాదత్తం చేయడం వంటి ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సీసీఎల్ఏ అధికారులు ఇప్పటికే విచారణ జరిపి లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. పటాన్‌చెరు, రామచంద్రాపురం, కంది, అమీన్పూర్, జిన్నారం మండలాలకు చెందిన పలు కీలక భూముల ఫైళ్లు మాదాపూర్‌లోని రియల్ ఎస్టేట్ కార్యాలయానికి రహస్యంగా తరలించి, రాత్రికిరాత్రి సర్దుబాట్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. బంగారు కత్తి తో భ్రమింపచేసి 'గొంతు కోసే పనుల లాగ' ప్రభుత్వానికి ప్రజలకు నష్టం వాటిల్లి అక్రమార్కులకు దోచిపెట్టి పరోక్షంగా స్వంతలాభం చేసుకొనే విధంగా పనులు చేస్తుంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంగారెడ్డి రురల్ పోలీస్ స్టేషన్, ఎఫ్ ఐ అర్ నం. 180/ 2025 పోలీస్ కేసులు నిందితుడైనటువంటి పాత్రికేయుడు పి.వి రావు లాంటి లుచ్చాలకు సహాయం చెయ్యడం, సంగారెడ్డి మండలం, పసల్వాడి గ్రామం, సర్వే నంబర్ 599 లో ప్రభుత్వానికి మభ్యపెట్టి, నిజాలను దాచిపెట్టి.. 'లుచ్చా పనులు చేసే పాత్రికేయుడికి సహాయం అందిస్తూ నిరంతరం పి.వి రావు లాంటి మోసగాన్ని కంటికి రెప్పలాగా కాపాడుతున్నాడని సాటి పాత్రికేయులు అసహనంతో రగిలిపోతున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన కంది గ్రామం, సర్వే నంబర్ 616 లో జరిగిన 'భారీ భూ కుంభకోణం' లోని నిజాలు 'లుచ్చా పనులు చేసే పాత్రికేయులకు తాయిలాలు' ఇచ్చిన విషయాలు బయటికి రాకుండా అడ్డుపడుతూ విచారణ జరుగకుండా ప్రభుత్వానికి యంత్రాంగానికి పట్టిన 'చీడపురుగు' లాగా వ్యవహరిస్తున్నాడని గ్రామస్తులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆర్డీవో బదిలీపై అధికార, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సంగారెడ్డి, పటాన్చెరు డివిజన్ లలో ఇంకా ఎంత మేరా భూ కుంభకోణాలు జరిగాయో సమగ్ర దర్యాప్తు చేపడితే మరిన్ని భూ కుంభకోణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పలువురు బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు.

## నందిగామలో వేగ జువెలరీ మెగా ఎగ్జిబిషన్ ప్రారంభం




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నందిగామ (ఎన్‌టిఆర్) : నందిగామ పట్టణంలోని రైతుపేటలో శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో శుక్రవారం నాడు వేగ జువెలరీ మెగా ఎగ్జిబిషన్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "నగలు ఆడపడుచులకు అలంకారం మాత్రమే కాదు, అవి సంస్కృతి, సాంప్రదాయం, సౌందర్యానికి ప్రతీక. వేగ జువెలరీ ఈ ఎగ్జిబిషన్ ద్వారా స్త్రీలకు విభిన్న డిజైన్లలో నగలను అందించడం శ్లాఘనీయం " అని పేర్కొన్నారు. ఈ మెగా ఎగ్జిబిషన్‌లో సాంప్రదాయ ఆధునిక డిజైన్లతో కూడిన బంగారు, వజ్ర, వెండి నగలు, అలాగే ఇతర విలువైన ఆభరణాలు ప్రదర్శనకు ఉంచారు. పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, వ్యాపారవేత్తలు, నగల ప్రియులు ఈ కార్యక్రమానికి హాజరై, వివిధ రకాల నగలను ఆసక్తిగా పరిశీలించారు. వేగ జువెలరీ నిర్వాహకులు, ఈ ఎగ్జిబిషన్‌లో నాణ్యమైన ఆభరణాలతో

పాటు ఆకర్షణీయమైన ఆఫర్లను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ నందిగామలో నగల ప్రియులకు ఒక విశేష అనుభవంగా నిలిచింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.